W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

2-8-2025





03

## ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.




08

# నకిలీ బిల్లుల కుంభకోణం!

**మార్వెల్ ఆసుపత్రి సీజ్ | రోగులకు వైద్యం లేకుండా బిల్లులు**

- సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం
- ఆరోగ్యశాఖ తనిఖీల్లో 168 నకిలీ కేసులు
- వైద్య మాఫియాపై అధికారులు కొరడా

ఖమ్మం, మహా

తెలంగాణలో ప్రభుత్వ సహాయ నిధుల దుర్వినియోగానికి సంబంధించి మరో ఘోర ఉదాహరణ వెలుగుచూసింది. ఖమ్మం జిల్లాలోని మార్వెల్ హాస్పిటల్ సొంతంగా స్క్రిప్ట్ రాసుకుని "నటించిన" డ్రామా ఫైనల్ గా అడ్డంకి తగిలింది. రోగులకు వైద్యం చేయకుండా చేసి చేసినట్టు నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేయాలన్న ప్రయత్నం వైద్యారోగ్యశాఖ అధికారుల ముమ్మర తనిఖీలతో భగ్నమైంది. ముఖ్యమంత్రి సహాయనిధిని దుర్వినియోగం చేస్తూ, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని లాభాల వేటగా మలచిన మార్వెల్ ఆసుపత్రిపై అధికారుల చర్య చట్టపరమైన కఠినతకు బీజం వేసింది.

ప్రభుత్వ ఆరోగ్య సహాయ నిధిని దుర్వినియోగం చేస్తూ, నకిలీ బిల్లుల మాయాజాలంతో ప్రజాధనం దోచుకుంటున్న ప్రయివేట్ హాస్పిటళ్ల బండారం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఖమ్మం నగరంలోని వైరా రోడ్డుపై ఉన్న మార్వెల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌పై జిల్లా వైద్యారోగ్యశాఖ తనిఖీలు నిర్వహించగా, దుర్మార్గపు లోపాలు వెలుగులోకి వచ్చాయి.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. కళావతి బాయి సిబ్బందితో కలిసి చేసిన ఆకస్మిక తనిఖీలో హాస్పిటల్ రికార్డుల్లో 168 రోగులకు వైద్యం చేసి నట్టు వివరాలు ఉన్నా, వాస్తవంగా వారు అక్కడ చికిత్స పొందలేదన్న స్పష్టత లభించింది. దీనిపై విచారణ చేయగా, వైద్యం చేయకుండానే నకిలీ డిశ్చార్జ్ సర్టిఫికెట్లు, బిల్లులు తయారు చేసి, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు పొందే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు.



04

## పొలం బాట పట్టిన ప్రజాప్రతినిధి

ఇల్లందు నియోజకవర్గ ప్రజల మనసుల్లో తనదైన ముద్ర వేసుకున్న శాసనసభ్యులు కోరం కనకయ్య మళ్లీ ఒకసారి ప్రజల మనస్సులను తాకే విధంగా వ్యవహరించారు. మండల పర్యటనలో భాగంగా టేకులపల్లి మండలంలోని బేతంపుడి గ్రామం వద్ద ఆయన చేసిన వినయపూరితమైన చర్య ప్రజల్లో విశేష స్పందన కలిగించింది.



08

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్య అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమీక్షలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ రాధికతో పాటు వివిధ వార్డులకు చెందిన వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
2-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రచారానికి శంకుస్థాపన పనులకు నిర్లక్ష్యం

- అశ్వారావుపేట మినీ ఇండోర్ స్టేడియం కాగితాలకే పరిమితం
- శంకుస్థాపనతో మొదలై నిర్లక్ష్యంతో నిలిచిన ప్రాజెక్టు
- ప్రజాప్రతినిధులపై స్థానికుల ఆగ్రహం
- శాఖల మధ్య సమన్వయ లోపమే ప్రధాన కారణం

**అశ్వారావుపేట, ఆగస్టు 1, మహా:** అశ్వారావుపేటలో జంగారెడ్డిగూడెం రోడ్డులోని నీటిపారుదల శాఖ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో రూ.2.60 కోట్ల వ్యయంతో మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు గత ఏడాది అధికారికంగా ప్రకటించారు. అయితే శంకుస్థాపనతో ఊహాజనితంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్టు... ఏడాది గడిచినా ముందుకు కదలలేదు. 2024 ఆగస్టు 29న హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు, శాసన సభ్యుడు పాల్గొన్నారు. విద్యార్థుల బ్యాండ్ వాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికి, కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. కానీ.. ఆ తరువాత పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు. దశాబ్దాలుగా పెరిగిన వృక్షాలను నరికి వేసినా, ఒక్క ఇటుక కూడా వేయకపోవడం, కనీసం ఫెన్సింగ్ లేకపోవడం వల్ల ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల సమక్షంలో జరిగిన కార్యక్రమం కేవలం ప్రచార నాటకమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### పట్టించుకోని పాలకులు - అసంతృప్తితో ప్రజలు

ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అధికార శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా స్టేడియం నిర్మాణం కాగితాలకే పరిమితమైందని స్థానికులు పేర్కొంటున్నారు. నాయకులు అభివృద్ధి పనుల కన్నా కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రారంభోత్సవ వేడుకలకే లక్షలు ఖర్చు చేసి, వాస్తవ పనుల్లో ఏమాత్రం చొరవ చూపకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ప్రశ్నించే స్థాయికి చేరిన సాధారణ ప్రజలు

వైభవంగా శంకుస్థాపన చేస్తే, పనులు ఎందుకు ముందుకెళ్లలేదు? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. కేవలం ప్రచారానికి పిల్లలను వాడుకున్నారు.. ఏడాది అయినా ఒక్క అడుగు ముందుకెళ్లని అభివృద్ధి పేరుతో మోసం చేశారు అంటూ తీవ్రంగా స్పందిస్తున్నారు. కార్యక్రమాల కోసం కాదు... అసలు అభివృద్ధి కోసం పాలన సాగాలన్నది ఇప్పుడిది ప్రజల గళంగా మారుతోంది.

## బోడియా తండాలో విద్యుత్ పోల్స్ ఏర్పాటు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం, బోడియా తండా గ్రామపంచాయతీ, నామ తండా ఇండ్ల పై నుండి గల ప్రమాద కర విద్యుత్ స్తంబాలను, నూతన పోల్స్ ను శుక్రవారం విద్యుత్ శాఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ రాణి వెంకన్న, కాంగ్రెస్ యువజన నాయకులు భూక్యా మాల్సూర్, భూక్యా భంగి, భూక్యా రమేష్ గ్రామ పెద్దలు గత కొద్ది క్రితం మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి నూతన స్తంబాలు మార్పించారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు. సహకరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, ఇట్టి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పాలేరు సాగర్ ఎడమ కాలువ వద్ద జరుగుతున్న యూటీ నిర్మాణ పనులను ఇరిగేషన్ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, అధికారులు శుక్రవారం పరిశీలించారు. మిగిలిపోయిన పనులను త్వరగతిన పూర్తి చేయాలని గుత్తేదారుడికి ఎస్ఈ సూచించారు. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తి చేసినట్లు ఎస్ఈ వెంకటేశ్వర్లు మీడియా కు తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ వ్యాపారవేత్తలు



**తల్లాడ, ఆగస్టు 1 ( మహా ):** తల్లాడ పట్టణానికి చెందిన సరికొండ హరీష్ రాజు, లక్ష్మి కుమారి దంపతుల కుమార్తె దివ్యతో నవీన్ వివాహం గురువారం రాత్రి వైరాలోని కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ నాయకులు, వ్యాపారవేత్తలు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, వ్యాపారవేత్తలు నంబూరి మోహన్ రావు, వేమిశెట్టి నాగన్న, సరికొండ అప్పలరాజు, అనుమోలు సర్వేశ్వరరావు, లగడపాటి నెహ్రూ, సతీష్, నంబూరి కనకదుర్గ ప్రసాద్, మణికంఠ, శ్రీను, మేహరాజ్, తదితరులు ఉన్నారు.

## సాగు భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి




**కొణిజర్ల ఆగస్టు 1 మహా:** మండల పరిధిలోని సింగరాయపాలెం రెవెన్యూ లో 1950,1960 పూర్వం నుండి జాగిదార్ భూములు కొనుగోలు చేసి ప్రభుత్వ పహణీ లో ఉన్న సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం రాష్ట్ర భూ కమీషన్ సభ్యులు భూమి సునీల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతులు తమ పంట భూములు పై హక్కులు లేకపోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. వరంగల్ ట్రిబ్యునల్ తీర్పు రైతులకు అనుకూలంగా ఉంది అని. జాగీరీదార్ భూ సిలింగ్ చట్టం పరిధిలో ఆ భూములు రైతులకు విక్రయం చేసినట్లు కూడా ప్రభుత్వం కు చూపించారు అని అన్నారు. రైతులకు భూ భారతి చట్టం లో భాగంగా పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి , నర్సయ్య, రైతులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, కట్టా రాంబాబు, బేగ్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను కాపాడుకుంటేనే ప్రకృతి బాగుంటుంది



**దమ్మపేట ,ఆగస్టు1మహా :** ప్రతి మానవుడు తన వంతు బాధ్యత గా ఇంటిముందు ఉన్న ఆవరణలో చిన్న మొక్కను నాటి ,దానిని సంరక్షించుకోగలిగిన నాడు ప్రకృతి కూడా మనల్ని కాపాడుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండలపరిదిలోని గండుగులపల్లి లో ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా గండుగులపల్లి లోని గ్రామ వీదులలో వనమహోత్సవ ఆవశ్యకత గురించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రక్కన గల ప్రాంతంలో ,వ్యవసాయ గట్టులపైన ,పాఠశాల ప్రాంగణాల దగ్గర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వలన జీవకోటి ప్రాణాలకు కావలసిన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని అన్నారు. ఇటువంటి వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా నైనా ప్రతి వారు స్పందిచాల్సిన నైతికత ఉందన్నారు. రేపటి భవిష్యత్ తరాలకు చక్కని ప్రకృతిని అందించాలంటే నేడు మనం పాటించే నిబంధనల పైనే రాబోవు తరాల వారి జీవన శైలి ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన అధికారులకు ,కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యంపిడివో రవీంద్ర రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి మహిందర్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఏపీఎంను సన్మానించిన మహిళ సంఘాలు

**కారేపల్లి, మహా :** కారేపల్లి ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లును ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. ఇప్పటి వరకు కారేపల్లి మండలానికి ఇంచార్జీ ఏపీఎంగా పని చేసిన పిడమర్తి వెంకటేశ్వర్లు ను రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు రావటంతో ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందన్నారు. దానిని సద్వినియోగ చేసుకోవటం ద్వారా మహిళాభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామన్నారు. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు బీ.చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా, సొందు, గ్రామదీపికలు కుర్ర శ్రీను, భూక్యా రాంబాబు, మాలోత్ బాలు, నూకల సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రజా సమాచార అధికారి ఆర్టీఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన

**ఖమ్మం,మహా:** జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన



మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా రోప్‌వేతో పర్యాటక అభివృద్ధి



**ఖమ్మం, మహా:** ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లేపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## లోక్యతండా పాఠశాల విద్యార్థులకు బెల్ట్, షూ వితరణ



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం లోక్యతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన వడ్తియా శోభన్ నాయక్ టై, బెల్ట్ గుర్తింపు కార్డ్స్, సిబందికి కూడా గుర్తింపు కార్డ్స్ ను వితరణ చేశారు. కాగా శుక్రవారం విద్యార్థులకు మండల విద్యాధికారి వీరస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరు ఏదో ఒక రకంగా వారి పాఠశాలలకు చేయూతను అందించాలని కోరారు. తమ పాఠశాల విద్యార్థులకు బెల్ట్ టై , ఐడీ కార్డులను అందించిన శోభన్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు.

## త్వరలో ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు



**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీ సీతారామ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయు. ఈ మేరకు శుక్రవారం ఛాంబర్ అధ్యక్షులు చారుగుండ్ల దేవి ప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు త్వరలో నిర్వహించాలని తీర్మానించారు. ఎన్నికలు కమిటీ కన్వీనర్ గా చెరుకూరి మల్లికార్జున రావు ని ఎన్నుకున్నారు. 60 రోజుల లోపు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిటీ కి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, కురుచేటి శ్రీనివాస్, రవికుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు



**ఖమ్మం సిటీ, మహా:** ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ రైతుబజార్ అడ్డాలో ఆటో డ్రైవర్లు కేక్ కట్ చేసి జరుపుకున్నారు. కార్యక్రమాన్ని అడ్డా ప్రెసిడెంట్ బండారి బాబు, ఆటో కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, “బీఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యాయి. పోలీసుల ఒత్తిడి లేకుండా పనిచేయగల పరిస్థితిని కల్పించారు,” అన్నారు. నాయకులు సత్తార్ మియా, వేణు సంగం, శ్రీనివాసరావు, రఘు, శంకర్, శివ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## ఆగస్టు 5 న ధర్నా



**తిరుమలాయపాలెం, మహా:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూ.ఎస్.పి ఎస్)ఇచ్చిన మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా రెండవ దశ లో జిల్లా కేంద్రంలో ఆగస్టు5న జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రంలో వారు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని, పి ఆర్ సి, డి ఏ లు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త పెన్షన్ పథకాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను ఇవ్వాలని, సిపిఎస్, రద్దు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, తదితర సమస్యలపై మొదటి దశ పోరాటం గా మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు , రెండవ దశగా ఆగస్టు5 న , జిల్లా కేంద్రాలలో ధర్నా, మూడవ దశలో ఆగస్ట్,23 న హైదరాబాద్ లో ధర్నా కార్యక్రమాలు తలపెట్టనున్నామని నాయకులు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రి రోడ్ వెడల్పు చేయాలి

**మహా భద్రాచలం:** భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెళ్లే రోడ్ వెడల్పు చేయాలని భద్రాచలం పట్టణ టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. రహదారి ఇరుకుగా ఉండటం కారణంగా ఎమర్జెన్సీ సమయాలలో అంబులెన్సు రావడానికి కూడా ఇబ్బందిగా మారిందని, తక్షణమే ప్రస్తుతం ఉన్న సి సి రోడ్ ను వెడల్పు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తాల్లూరి చిట్టిబాబు, కొడాలి శ్రీనివాసన్, కుంచాల రాజా రామ్, పల్లింటి దేశప్ప, చంటి, రేపాక రాంబాబు, కొండవీటి అశోక్ పాల్గొన్నారు.


## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

**ఖమ్మం సిటీ, మహా:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. శుక్రవారం నాడు 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర నుండి ప్రారంభమైంది. 32, 33,35,47,48వ డివిజన్లో పంపిణీ కార్యక్రమం జరిగింది.

## విద్యార్థులకు అన్నదానం

**మహా భద్రాచలం:** మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి జయంతిని పురస్కరించుకొని, కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గిరిజన వికాసం స్పెషల్ స్కూల్ లోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కుటుంబ సభ్యులు కుంజా ధర్మారావు, చినబాబు దొర, బీజేపీ నాయకులు ఆవుల సుబ్బారావు, రామ్మోహన్ రావు నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. దివ్యాంగుల అభయం పేరుతో నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశానికి పిలుపు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అనుబంధ సంఘాలు, బ్లాక్, మండల, పట్టణ, జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో జిల్లాలోని జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, తదితరుల న్యాయమైన ప్రాతినిధ్యం కోసం చర్చ జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు గంటా విజయ్, రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పక హాజరై ఈ చారిత్రాత్మక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సి.వి.వి.ఎస్.మూర్తికి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 01(మహా):** సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 36 సంవత్సరాలపాటు పని చేసి ప్రస్తుతం పిఎం వింగులో పర్సనల్ మేనేజర్ గా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్. మూర్తిని జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) రిక్రూట్మెంట్ బెనెడిట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు అన్ని విభాగాల అధికారుల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన పర్సనల్ మేనేజర్ సి.వి.వి.ఎస్.మూర్తి క్లర్క్ నుండి పర్సనల్ మేనేజర్ గా 36 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో అంకిత భావం క్రమశిక్షణ సమయపాలనతో కష్టించి పనిచేసి అందరి ప్రశంశలు పొందారని తెలిపారు.

## పరిశుభ్రతతో వ్యాధుల నియంత్రణ

**ఖమ్మం, మహా:** ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళు ్ళ తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రెయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



# పొలం బాట పట్టిన ప్రజాప్రతినిధి

- నాటు వేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- రైతు కూలీ అక్కచెల్లెమ్మలతో సంపక్తి భోజనం
- పొలంలో నారు పికి 'వరి నాటు'లో మమేకం







**టేకులపల్లి,మహా:** ఇల్లందు నియోజకవర్గ ప్రజల మనసుల్లో తనదైన ముద్ర వేసుకున్న శాసనసభ్యులు కోరం కనకయ్య మళ్లీ ఒకసారి ప్రజల మనస్సులను తాకే విధంగా వ్యవహరించారు. మండల పర్యటనలో భాగంగా టేకులపల్లి మండలంలోని బేతంపుడి గ్రామం వద్ద ఆయన చేసిన వినయపూరితమైన చర్య ప్రజల్లో విశేష స్పందన కలిగించింది. మధ్యాహ్న భోజన విరామ సమయంలో రోడ్డు వెంబడి పొలాల్లో వరి నాటు పనుల్లో నిమగ్నమైన కూలీ అక్కచెల్లెమ్మలను గమనించిన ఎమ్మెల్యే తాను ప్రయాణిస్తున్న కారును ఆపి, వారి వద్దకు వెళ్లారు. కేవలం పలకరించేందుకు కాదు, వారితో సంపక్తిగా భోజనం చేయడం, ఆ తర్వాత స్వయంగా చేతికి మడచుకొని నారు పికి నాటు వేయడం ఒక ప్రజాప్రతినిధి నిజమైన సానుభూతి, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. పట్టభద్రుడైన శాసన సభ్యుడు, అధిక స్థాయిలో ఎదిగిన నేత అయినా, మట్టిలో కలిసిపోయే తత్వం కలిగిన కోరం కనకయ్య పొలం వద్ద వర్షపు మబ్బుల్లో మట్టి నిమగ్నమైన మహిళా కూలీల మధ్య కాలినడకన చేరి, వారి జీవితాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. కేవలం పథకాల ప్రకటనలకే పరిమితం కాకుండా, భౌతికంగా అక్కడ ఉండి వారి బాధలు తెలుసుకోవాలన్న ఆత్మీయత ఆయన నడకలో, భోజనంలో, చేతి పనిచేసిన ప్రతి నిమిషంలో కనిపించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'వ్యవసాయ కూలీలు, మహిళా రైతులు నిజమైన శ్రమజీవులు. వారికి కష్టమొస్తే వ్యవసాయ రంగానికి గుండెదు నొప్పి. వాళ్లతో కలిసి పొలం దిగి మట్టి పాలి పెట్టడం వల్ల నాకూ ఒక కొత్త ఉత్సాహం వచ్చింది. పాలకులుగా మేము ప్రజల కష్టాన్ని ప్రత్యక్షంగా చూడాలి. పట్టించాలి. అప్పుడు మాత్రమే పాలన న్యాయంగా ఉంటుంది" అని భావోద్వేగంగా అన్నారు. బేతంపుడి రైతులు, మహిళలు ఎమ్మెల్యే ఈ అనూహ్య విచ్చేస్తి ఆశ్చర్యంతోపాటు గౌరవాన్ని కూడా చాటారు. "ఇంతటి స్థాయిలో ఉన్న మన ఎమ్మెల్యే మాకు ఇంత దగ్గరగా వచ్చి భోజనం చేయడం, పనిలో పాల్గొనడం ఎన్నడూ చూడలేదు. ఆయన మనల్ని మనవుల్లా చూశారు" అని గుండెపోటుతో స్పందించారు. ఇల్లందు నియోజకవర్గంలో నూతన రాజకీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న కోరం కనకయ్య ఇలా ప్రజల మధ్యకి అడుగుపెట్టి, శ్రమను పంచుకుంటూ ముందుకు సాగడమంటే పాలనకు మరో రూపాన్ని ఇవ్వడమే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "తల్లిపాల వారోత్సవాలు 2025 వాల్ పోస్టర్ " ను జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ, ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించు కోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ తండాలో చిచ్చురేపిన భూవివాదం

- భూమికి హక్కుదారు ఒకరు... పట్టా మరొకరికీ
- తరాలుగా భూమిని అనుభవిస్తున్న రైతుకు తండా సపోర్ట్
- అక్రమ పద్ధతిలో పట్టా పొంది కోర్టు ఆర్డర్ కూడా తెచ్చాడు..
- పట్టా ఉందని పత్తి మొక్కలను ధ్వంసం చేశాడు
- అక్రమ పట్టాదారుపై తిరగబడ్డ తండావాసులు
- కారేపల్లి పోలీస్ స్టేషన్ ముందు గోవింద్ తండా గ్రామస్తుల ఆందోళన
- పత్తి పీకిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఇరువర్గాలపై కేసు నమోదు చేసిన పోలీసులు





**కారేపల్లి ,మహా:** గోవింద్ తండాకు చెందిన బర్మావత్ బద్రుకు తరాల తరబడి వారసత్వంగా రెండు ఎకరాల భూమి వచ్చింది. అందులోనుంచి ఒక ఎకరం భూమి నీ పదేళ్ల క్రితం తన బంధువైన బర్మావత్ రాందాస్ అనే వ్యక్తికి విక్రయించాడు. ఎకరం కొనుగోలు చేసిన రాందాస్ అక్రమంగా రెండెకరాలు ఐదేళ్ల క్రితం పట్టా చేయించుకున్నాడు. పట్టా చేయించుకున్నాడు గాని దాన్ని బయట పెట్టలేదు, భూమీ్మదికి రాలేదు. కొనుగోలు చేసిన ఎకరం భూమిని మాత్రమే సాగు చేస్తున్నాడు. భద్రు కు ఉన్న ఏకైక కుమారుడు సురేష్ వికలాంగుడు. ఈ ఎకరం భూమి ఆ వికలాంగుడికి ఆధారం. అక్రమంగా పట్టా చేయించుకున్న రాందాస్ ఎకరం భూమిని స్వాధీనం చేసుకునేందుకు కోర్టు ద్వారా ఆర్డర్ తీసుకుని పోలీస్ ప్రొటెక్షన్ కూడా కోరాడు. కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్న రాందాస్ సురేష్ సాగు చేసి న ఎకరం భూమిలో శు క్రవారం ట్రాక్టర్ పెట్టి పత్తి మొక్కలన్ని పీకేశాడు. పంటను నాశనం చేశాడనీ నాకు న్యాయం చేయాలని కోరుతూ వికలాంగుడైన సురేష్ పురుగుల మందు డబ్బాతో పంట చేలోనే నిరసన తెలిపారు. పచ్చని పంటను నాశనం చేశాడని గోవింద్ తండా గ్రామస్తులంతా సురేష్ కు సంఘీభావం తెలుపుతూ ఊరు ఊరంతా కదిలి కారేపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చారు. పత్తి మొక్కలను పీకేసిన వారిపై చర్యలు తీసుకొని బాధిత రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోవింద్ తండా గ్రామస్తులు కారేపల్లి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. సీఐ



తిరుపతిరెడ్డి, ఎస్సై గోపి తండా వాసులతో మాట్లాడి వారిని అక్కడి నుంచి పంపించారు. పత్తి చేను పీకిన రాందాస్ పైనా పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేసిన ఇరు వర్గాల పైన పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



**కామేపల్లి, ఆగస్టు 1 మహా:** స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఎల్లంకి నవీన్ లు అన్నారు. మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేవండ్ల రాంబాబు అధ్యక్షతన టిడిపి కార్యకర్తలతో గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉందని కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం కల్పించి టిడిపి పార్టీ మెజార్టీ స్థానాలు కైవాసం చేసుకునేలా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన టిడిపి సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె నాగయ్య, గొర్రెపాటి రామయ్య, దేవండ్ల జానయ్య, మండల ఎస్సీ సెల్ నాయకులు మోహన్ రావు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలి



**కూసుమంచి, మహా:** స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ డా.శ్రీజ కూసుమంచి మండలంలోని పాలేరు, గైగోళ్ళపల్లి గ్రామాలను శు క్రవారం పరిశీలించారు. మొదట పాలేరు గ్రామపంచాయతీని సందర్శించి అక్కడ జరిగే సానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఇళ్లలో వర్షపు నీరుని నిలువ వుంచుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అదేవిధంగా హెల్త్ డిపార్ట్మెంట్ వారిని ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రావు, పాలేరు, గైగొల్లపల్లి, లాల్సింగ్ తండా, సంధ్యాతండా పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 01 (మహా):** మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టి జి డబ్ల్యు ఎస్ డబ్ల్యు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఎ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఎ హెచ్ టి యు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు

## సిపిఎం పోరాట ఫలితంగానే ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 01 (మహా):** సీపీఎం నాయకత్వంలో శుక్రవారం కొత్తగూడెంలోని ప్రధాన రహదారి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ, కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్రధాన రహదారి సెవెన్ హిల్స్ నుండి సింగరేణి ఆసుపత్రి వరకు ఉన్న పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ, బస్తీలో ధర్నా నిర్వహించడం, చివరికి మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఫలితంగా రోడ్డు విస్తరణ పనులు సంబంధిత అధికారులు వేగవంతం చేశారన్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకపోవడం వల ప్రజలు అనేక సమస్యలు పడ్డారని భూక్య రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
2-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## నూతన ఏపీఎంగా వెంకట రామారావు బాధ్యతలు



**కామేపల్లి, మహా:** కామేపల్లి నూతన ఏపీఎంగా మాదాసు వెంకట రామారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగా ఏనుకూరు మండలం నుండి కామేపల్లి మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండలంలోని రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు. నూతన ఏపీఎం గా బాధ్యతలు చేపట్టిన మాదాసు వెంకట రామారావుకు సీసీలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీద్కైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల తరగతి గదులు శిధిలావస్థలు ఉన్నాయని వాటిని పునర్మీనం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతి కృష్ణమూర్తి



**కారేపల్లి, మహా :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరజీవి కాచం కఅష్ణమూర్తిగారు 19వ వర్ధంతి శుక్రవారం కారేపల్లిలోని భాగం రామ నరసయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లుఆర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు వజ్జా రామారావు, సిఐటియు కన్వీనర్ కే.నరేంద్ర, నాయకులు నాగేశ్వరరావు, కేలోతత్ రవి, శనగ రాంబాబు, వీరయ్య శివ వెంకటేశ్వర్లు శ్రీను పాల్గొన్నారు

## వెంకటసాయి నగర్ నూతన కమిటీ ఎన్నిక





**కారేపల్లి, మహా:** కారేపల్లి లోని శ్రీ వెంకట సాయి నగర్ కాలనీ నూతన కమిటీ ని శుక్రవారం ఎన్నుకున్నారు. శ్రీ వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షుడిగా గుగులోతు రాంబాబు, ఉపాధ్యక్షుడిగా పొదెం రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ వెంకట సాయి నగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి, వెంకట సాయి నగర్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఇటీవల.. శ్రీ వెంకట సాయి నగర్ లో ఎలాంటి చోరీలు జరగకుండా , కాలనీ కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా.. కాలనీలో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించేందుకు ఇటీవల గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చాందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్, సమ్మయ్య, శంకర్, నాగేశ్వరరావు, ఈశ్వర్, సీతారాములు, రామకృష్ణ, చారువాక, బి హనుమంతరావు, ఉండం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

- యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి....
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 01 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్‌లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 54 మంది బాలకార్మికులకు విముక్తి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 01 (మహా):** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -11 వ విడతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి, జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ 11 విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ - 11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడా ల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ - 11 లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# ఆపరేషన్ థియెటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు ఆగస్ట్ 01 (మహా):** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి మొక్కలు నాటి,ఆసుపత్రిలో ప్రసూతి మహిళ ల వద్దకు వెళ్ళి అందిస్తున్న వైద్యం వివరాలు, వెలుసుబాటులు అడిగి తెలుసుకొని నూతనంగా ఏర్పాటు చేసిన " ఆఫరేషన్ థియెటర్" ను ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు , డిసిహెచ్స్ డాక్టర్ రవి బాబు, మెడికల్ సూపర్డెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓలు రాంనివాస్, షకీర్, నర్సింగ్ సూపర్డెంట్ ఫర్జానా,సానిటేషన్ సూపర్వైజర్ జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు మాడుగుల సాంబమూర్తి, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 5న కొత్తగూడెంలో జరిగే యుయస్పిసి ధర్నాను జయప్రదం చేయండి



**టేకులపల్లి - మహా :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి(యుయస్పిసి)మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 5న కొత్తగూడెంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఈరోజు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం ప్రధానోపాధ్యాయులు డి.జగన్ గారిచే జరిగిన యూఎస్పిసి మూడు దశల పోరాట కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జూలై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలని ఉపాధ్యాయుల పదోన్నతులతోపాటు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాల. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, ఉపాధ్యాయులు బి.వాల్యా,ఎ.కిషన్, కె.ఎర్రయ్య,ఎం.శ్రీనివాసరావు,డి.వీరన్న, బి. వీరన్న, టి. రామారావు, కె.భిక్షమయ్య, ఎం.రాంబాబు,ఈ జానయ్య పాల్గొన్నారు.

# ఏవో అన్నపూర్ణ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో రైతులకు వరి పొలాలలో అజోల్ల వదలడం వల్ల అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సరిత పాల్గొని మండలంలోని బి కాలనీ తండాకు చెందిన సుధాకర్ వరి క్షేత్రంలో అజోల్ల చెల్లి యూరియా బస్తా వాడకం తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించా రు టేకులపల్లి కోయగూడెం కొత్త తండా గ్రామాల్లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. మండల ఏవో అన్నపూర్ణ ఏఈఓ భాగ్యశ్రీ ప్రవీణ్ పాల్గొన్నా రు

# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మరాదు

**ఖమ్మం సిటీ, మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వైరా నియోజకవర్గ సీనియర్ నాయకుడు లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జూలూరుపాడు మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ, "వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి బలముందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తుంచుకుంటూ మళ్లీ మనమే గెలుపొందుతామన్న నమ్మకం కలుగుతోందని" స్పష్టం చేశారు.

# నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు జరుగుతుంది: ఏఓ



**కూసుమంచి, మహా:** పంటలను సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు ఆయా పంటల్లో నానో యూరియాను వినియోగించాలని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని కూసుమంచి మండల వ్యవసాయ శాఖాధికారి రామడుగు వాణి తెలిపారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రియర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

**చింతకాని,ఆగస్టు 1(మహా:** చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డ్స్ మంజూరు చేస్తానని చేసిన హామీల్లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు మంజూరి చేయరా ఆ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డులు కల్పించడంతోపాటుగా అదనంగా కొత్త సభ్యులను రేషన్ కార్డులో యాడ్ చేయడం కూడా జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు చాలా సంతోషంతో నూతన రేషన్ కార్డులు మంజూరి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నానో యూరియాతో మొక్కకు నూరుశాతం పోషకాలు

**కారేపల్లి, మహా :** యోరియాకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకంతో వృద్ధాశాతం చాలాతక్కువ అని నూరుశాకం పోషకాలు అందుతాయని కారేపల్లి ఏవో బట్టు అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం కారేపల్లి పరిధిలోని పేర్ని వెంకటేశ్వర్లు పత్తి పంటలో నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ నానో టెక్నాలజీ వినియోగించటం ద్వారా మొక్కలకు ఆకులలోని పత్ర హరితాల ద్వారా పోషకాలు అందించటం జరుగుతుందన్నారు. యూరియాను భూమిలో వేయటం ద్వారా 50 శాతం నత్రజనిగాలిలో కలుస్తుందన్నారు. నానో యూరియాతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పలం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎస్‌కె.మున్ని, రైతులు తలారి చంద్రప్రకాష్, తుమ్మలపల్లి కోటేశ్వరరావు, బానోత్ రాములు, రాంజీ పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్సై



**తల్లాడ, ఆగస్టు, 1,( మహా):-** ఆగస్టు 5 నుంచి కల్లూరు గవర్నమెంట్ కళాశాల ప్రాంగణం లో జరగబోయే అండర్ 16 స్కూల్ లెవెల్ రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ పోటీల పోస్టార్ను ఆవిష్కరించిన తల్లాడ ఎస్ఐ ఎన్.వెంకటకృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఎస్ఐ బి. వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ కె.చెన్నారావు, జే ఏ ఓ డి. వెంకట్ , కానిస్టేబుల్ జి.మురళి కృష్ణ . టోర్నమెంట్ ఆర్గనైజషర్ కె. నాగేశ్వరావు, ఇమ్రాన్, శ్రీనివాస్ మరియు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు.టీమ్ ఎంట్రీ కి చివరి తేదీ 02-08-205.ఒకే పాఠశాలకి చెందిన విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. వైట్ డ్రెస్ లేక స్కూల్ యూనిఫామ్ తో ఆడవచ్చు, ఎవరి కిట్ వారే తెచ్చుకోవాలి, ఆధార్ కార్డ్ మరియు బోనోఫైడ్ సర్టిఫికెట్స్ తప్పనిసరి.ఎటువంటి ఎంట్రీ ఫీ లేదు. కె నాగేశ్వర రావు 9000696047 సంప్రదించాలని కోరారు.

# గంధసిరిలో సిసి రోడ్డు నిర్మాణానికి వినతి

**ముదిగొండ ఆగస్టు 01 మహా:** మండలపరిధిలో గంధసిరి ఇందిరమ్మ కాలనీలో దక్షిణ వైపు ఉన్న ఖాళీ స్థలంలో సీసీ రోడ్డుతోపాటు,డ్రైనేజ్ కాలువను నిర్మాణం చేయాలని కోరుతూ కాలనీకి చెందిన గ్రామస్తులు ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జూనియర్ అసిస్టెంట్కు వినతపత్రం అందజేశారు.గతంలో ఆస్థలంలో సిసి రోడ్డు,డ్రైనేజ్ కాలువ నిర్మాణం చేయాలని అప్పటి నాయకులు నిర్ణయించిన నేటి వరకు ఆచరణలో అమలు కాలేదని అధికారుల ముందు వారు వాపోయారు. ఈకార్యక్రమంలో గంధసిరి గ్రామవాసులు వల్లంకొండ వెంకటేశ్వర్లు,షేక్ నన్నేసాహెబ్, వల్లంకొండ ఆదినారాయణ,పాలకేటి ఉపేందర్, వల్లంకొండ నాగేంద్ర,వల్లంకొండ వెంకటేష్, ఓరుగంటి సునీత,భూతం శీను,వడ్డెపూడి తిరపయ్య,మరీదు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు సిఐగా దొబ్బల శ్రీలక్ష్మి బాధ్యతల స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 01 ( మహా):** జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా దొబ్బల శ్రీలక్ష్మి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం కమీషనరేట్ పరిధిలోని సిపిటిసి నుండి జూలూరుపాడు సిఐగా వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సిఐ ఆలేటి ఇంద్రసేనారెడ్డి మల్టీ జోన్ వన్ ఐ జి పి కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. జూలూరుపాడు సర్కిల్ కార్యాలయంలో సిఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీలక్ష్మికి జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి సాదర స్వాగతం పలికారు.

# వివికెపురంలో ఎల్ఓసి చెక్కు అందజేత

**ముదిగొండ ఆగస్టు 01 మహా:** మండలపరిధిలో వనంవారికిష్టాపురంలో అనారోగ్య బాధితులు పొదిలి శరణయ్య అనే వ్యక్తికి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు ఎల్వోసి రూ 2.50 లక్షలు విలువైన చెక్కు మంజూరు కాగా,ఆ చెక్కును,గ్రామంలోనే బాధితునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోన్ ఇన్చార్జి మట్టా బాబురామిరెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు పొదిలి తిరపయ్య,నాయకులు పణితి పాపారావు,మల్లెల అజయ్ కుమార్,బత్తిని పుల్లయ్య,ఏటుకూరి నాగయ్య సోమగాని నాగయ్య,దోమల కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించిన పోట్రు కిరణ్

**తల్లాడ ఆగస్టు 1( మహా):** తల్లాడ పట్టణానికి చెందిన గుండ్ల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో ఇటీవల హైదరాబాదులో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు మరియు పోట్రు లక్ష్మయ్య ట్రస్టు వ్యవస్థాపకులు పోట్రు కిరణ్ శుక్రవారం రాకేష్ కుటుంబాన్ని సందర్శించి రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రతీ ఎకరానికి నీటిని అందించేందుకు కృషి

**నేలకొండపల్లి, ఆగస్టు 1 మహా :** ప్రతీ ఎకరానికి నీటిని అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెరువుమాధారం ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల భూషయ్య పేర్కొన్నారు. లిఫ్ట్ నీటిని శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... చెరువుమాధారం ఎత్తిపోతుల పథకం నీటి ద్వారా ఆయకట్టు కింద ఉన్న ప్రతీ ఎకరానికి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాయగూడెం, కొంగర, కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం, వల్లభి గ్రామాలకు చెందిన దాదాపు 4,800 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు తెలిపారు. చెరువు లో నీటి సామర్థ్యం ఉన్న వరకు నిరంతరం లిఫ్ట్ ద్వారా రైతులకు నీటిని అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, రైతుల సహాకారంతో ఎత్తిపోతుల పథకం ను విజయవంతంగా నిర్వహించేందుకు తగిన . ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ప్రస్తుతం మూడు పంపుల ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. మిగిలిన రెండు పంపులు మరమ్మతలు ఉన్నందున్న రిపేర్ అనంతరం విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యలగాల పద్మ, రైతులు తీగ కొండలు, నాగరాజు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోట్రు కిరణ్

**తల్లాడ ఆగస్టు 1( మహా):** తల్లాడ పట్టణానికి చెందిన గుండ్ల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో ఇటీవల హైదరాబాదులో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు మరియు పోట్రు లక్ష్మయ్య ట్రస్టు వ్యవస్థాపకులు పోట్రు కిరణ్ శుక్రవారం రాకేష్ కుటుంబాన్ని సందర్శించి రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్, శ్రీనివాస్ రెడ్డి,గద్దె నరేష్,కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి ఏనుగుల అంజి.తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.




## పేదింటి చదువుల బిడ్డకు ఆర్థిక సహాయం

**ముదిగొండ ఆగస్టు 01 మహా:** మండలపరిధిలో వల్లభి గ్రామానికి చెందిన దరిపల్లి పుల్లయ్య జానకి దంపతుల కుమార్తె అనూష ఎంసెట్లో 40కె ర్యాంకు సాధించి,ఏఐఎంఎల్ బీటెక్ మొదటి సంవత్సరం చదివేందుకు ఆసక్తి ఉన్న,ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న అనూష పరిస్థితిని తెలుసుకున్న ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలకొండస్వామి దాతృత్వంతో పేదింటి బిడ్డ అనూషకు శుక్రవారం సొసైటీ కార్యాలయంలో రూ 22 వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత జీవితానికి బాటలు వేసుకోవాలని అనూషకు సూచించారు.తన చదువుకు రూ 22 వేల ఆర్థిక సాయం అందజేసిన తుపాకులు యలగొండ స్వామికి అనూష తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



## యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ముదిగొండ ఆగస్టు 01 మహా:** సొసైటీ కార్యాలయంలో యూరియా అందుబాటులో ఉందని,రైతులు ఆందోళన పడకుండా యూరియాను సద్వినియోగం చేసుకోవాలని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి అన్నారు. ముదిగొండ సొసైటీ కార్యాలయాన్ని శుక్రవారం ఏఓ సరిత సందర్శించి రికార్డులను పరిశీలించి యూరియాను రైతులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సీఈఓ కె వెంకటరత్నం, ఏఈఓ ఎ మౌనిక,సొసైటీ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# నకిలీ బిల్లుల కుంభకోణం..!




**ఖమ్మం, మహా:** తెలంగాణలో ప్రభుత్వ సహాయ నిధుల దుర్వినియోగానికి సంబంధించి మరో ఘోర ఉదాహరణ వెలుగుచూసింది. ఖమ్మం జిల్లాలోని మార్వెల్ హాస్పిటల్ సొంతంగా స్క్రిప్ట్ రాసుకుని "నటించిన" డ్రామా ఫైనల్ గా అడ్డంకి తగిలింది. రోగులకు వైద్యం చేయకుండా చేసి చేసినట్టు నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేయాలన్న ప్రయత్నం వైద్యారోగ్యశాఖ అధికారుల ముమ్మర తనిఖీలతో భగ్నమైంది. ముఖ్యమంత్రి సహాయనిధిని దుర్వినియోగం చేస్తూ, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని లాభాల వేటగా మలచిన మార్వెల్ ఆసుపత్రిపై అధికారుల చర్య చట్టపరమైన కఠినతకు బీజం వేసింది. ఈ చర్య ప్రజల్లో విశ్వాసం నెలకొల్పడానికి దోహదపడుతుందా? ఇలాంటి మాఫియాను ఎంతవరకు అణిచివేయగలుగుతారు అన్నదే అసలు ప్రశ్న. ప్రభుత్వ ఆరోగ్య సహాయ నిధిని దుర్వినియోగం చేస్తూ, నకిలీ బిల్లుల మాయాజాలంతో ప్రజాధనం దోచుకుంటున్న ప్రయివేట్ హాస్పిటల్ల బండారం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఖమ్మం నగరంలోని వైరా రోడ్డుపై ఉన్న మార్వెల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌పై జిల్లా వైద్యారోగ్యశాఖ తనిఖీలు నిర్వహించగా, దుర్మార్గపు లోపాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. కళావతి బాయి సిబ్బందితో కలిసి చేసిన ఆకస్మిక తనిఖీలో హాస్పిటల్ రికార్డుల్లో 168 రోగులకు వైద్యం చేసినట్టు వివరాలు ఉన్నా, వాస్తవంగా వారు అక్కడ చికిత్స పొందలేదన్న స్పష్టత లభించింది. దీనిపై విచారణ చేయగా, వైద్యం చేయకుండానే నకిలీ డిశ్చార్జ్ సర్టిఫికెట్లు, బిల్లులు తయారు చేసి, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు పొందే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ అధికారులు హాస్పిటల్‌ను తాత్కాలికంగా సీజ్ చేయగా, సంబంధిత డాక్టర్లు, సిబ్బందిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. అవసర చికిత్స పొందుతున్న రోగులను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలకు తరలించి వైద్య సేవలు కల్పిస్తున్నారు. ఈ మోసంతో వైద్య రంగంపై ప్రజల నమ్మకానికి గండిపడే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధిని నిజంగా అవసరం ఉన్న పేదలకు కాకుండా, ప్రయివేట్ ఆసుపత్రులు ఇలాంటి నకిలీ పద్ధతుల ద్వారా దోచుకుంటే అది ప్రభుత్వ నిధుల పట్ల అప్రతిష్ఠ కలిగించే అంశమే. ప్రభుత్వం ఇటువంటి నకిలీ వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తూ, ఆరోగ్యశాఖ అధికారులను తనిఖీలు ముమ్మరం చేయాలని పేర్కొంటున్న నేపథ్యంలో, మరిన్ని ఆసుపత్రుల్లో ఇలాంటివే వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యమంత్రి సహాయనిధిపై మోసాలు చేసిన ఆసుపత్రులపై చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్య అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమీక్షలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ రాధికతో పాటు వివిధ వార్డులకు చెందిన వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. నగరపాలక పరిపాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు అధికారులపై స్పష్టమైన బాధ్యతలు విధించారు. ప్రతి వార్డ్ ఆఫీసర్ తమ పరిధిలో శానిటేషన్ పనులపై ఆకస్మిక పర్యవేక్షణలు జరపాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతి సోమవారం కేటాయించిన డివిజనల్ కార్యాలయంలో ప్రజావాణిని నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజల నుంచి సమస్యలు స్వయంగా తెలుసుకోవడం ద్వారా పరిష్కారాలకు మార్గం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ వాహనాల వినియోగంలో పారదర్శకత కోసం డీజిల్ కూపన్లను జారీ చేసే బాధ్యతను ఆయా వార్డుల వార్డ్ ఆఫీసర్లకే అప్పగించాలని స్పష్టం చేశారు. వాహనాల వినియోగంపై పూర్తి నియంత్రణ ఉంటేనే మరింత సమర్థవంతంగా పని చేయొచ్చని వివరించారు. ప్రజల పట్ల ఉత్తమ సేవలందించే వార్డ్ ఆఫీసర్లకు ప్రోత్సాహకంగా "బెస్ట్ వార్డ్ ఆఫీసర్ అవార్డు"ను నెలవారీగా అందజేయనున్నట్టు వెల్లడించారు. ఈ విధానం ఇతర అధికారులకు ప్రేరణగా నిలవనుంది. డెంగ్యూ కేసులు కనిపిస్తున్న ప్రాంతాల్లో వెంటనే క్రిమినాశక మందుల పిచికారి చేపట్టాలని సూచించారు. నీటి నిల్వల వద్ద, చెత్త కుప్పల వద్ద మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు నిష్కళంకంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని, ఇందులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ జరగాలన్నారు. ప్రతి వార్డ్ ఆఫీసర్ తన పరిధిలోని పరిస్థులను అర్థం చేసుకుని ప్రత్యేక డివిజన్ ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఈ పథకాల్లో వర్కర్ల హాజరు, వాహనాల వినియోగం, శానిటేషన్ పనుల పురోగతిపై సమగ్ర నివేదికలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మున్సిపల్ పరిపాలనపై ఆధారపడి ఉంటాయని, దీనిపై అధికారులు తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని కమిషనర్ అభిషేక్ ఆగస్య స్పష్టంచేశారు.